విశ్వనాథ వారి



# ముద్దు వడ్డన్లు - 5

సంకలన కర్త : డా. వెలిచాల కొండలరావు

విశ్వనాథ సాహిత్య పీఠం ప్రచురణ

విశ్వనాథ వారి

# ముద్దు వడ్డన్లు - 5

సంకలన కర్త: డా. వెలిచాల కొండలరావు

విశ్వనాథ సాహిత్య పీఠం ప్రచురణ

విశ్వనాథ వారి

ముద్దు వడ్డన్లు - 5

సంకలన కర్త : డా. వెలిచాల కొండలరావు

© 2009 విశ్వనాథ సాహిత్య పీఠం ప్రచురణ

Price : Rs. 50/-

For Copies :

**VISWANATHA SAHITYA PEETHAM**
**Sister Nivedita Foundation**
11-4-654/3, Red Hill, Lakdi-ka-pul,
Hyderabad - 500 004.
Ph : 23396358/23305134

**M/s. VISALANDHRA BOOK HOUSE**
4-1-435, Bank Street, Hyderabad - 500 001
All its Branches in A.P.
&
All other leading Book Shops

**Printed at :**
**Sri Uday Printers,**
**Vittal wadi,**
**Narayanguda,**
**Hyderabad.**

# ముద్దు మాట

- డా. అద్దేపల్లి రామమోహన్‌రావు

"ముద్దువడ్డనలు" అనే పేరు వినగానే నాకు ఆశ్చర్యం కలిగింది. మొదటిది వడ్డనకు ముద్దు అనే విశేషణం ప్రయోగించడం నాకు తెలియదు. రెండోది, ఒక రచయిత గురించిన హాస్య సంభాషణల సంకలనానికి ఇలాటి పేరు ఎందుకు పెట్టారనే ప్రశ్న. ఈ విషయాన్ని గూర్చి 'ముద్దు వడ్డనలు' ప్రచురించిన వెలిచాల కొండలరావు గారినే అడిగాను. "ఇది తెలంగాణా ప్రాంతంలో కొన్ని చోట్ల ప్రాచుర్యంలో ఉన్న నుడికారం. తెలంగాణలో 'వడ్డన' యను పదాన్ని భోజనం వడ్డించడానికే  కాకుండా వెటకారంతో కూడిన సంబోధనలకు, సంభాషణలకు కూడా వాడుతారు. ఇవి మాటాలతో కొట్టేలాంటివి, కొరడా ఆడించేలాంటివి" అన్నారు. ఈ పుస్తకంలోని వాటిని 'వడ్డన' అని ఎందుకన్నారని నేను ఆలోచిస్తే, ఇవి కాస్త కారంతో మిళితమైన చమత్కారాలు, సరసోక్తులు, సరదోక్తులు, వీటిలో విషయాల గాంభీర్యతకన్నా విసుర్ల గాంభీర్యత ఎక్కువ కనుక అ□లాంటి వాటిని అందించే గ్రంథానికి 'ముద్దు వడ్డనలు' అనే పేరు బాగా సరిపోయిందనిపించింది. ఇంకెలాంటి పేరూ ఇంత బాగుండదనిపించింది. ఇలాంటి వాటికి సాధారణంగా 'విశ్వనాథ హాస్యోక్తులు, చతురోక్తులు' యని చాలా మంది పేర్లు పెడుతుంటారు. కాని 'ముద్దు వడ్డనలు' అనే పేరులో వాచ్యత లేదు. రమ్యమైన ధ్వని ఉంది.

వెలిచాల కొండలరావుగారు, పాశ్చాత్యులు, మహా రచయితల రచనల్ని ప్రజల్లోకి తీసికెళ్ళే విధానాలన్నీ తెలిసినవారు. వాటిని మన సాహిత్యానికి కూడా అన్వయించి కృషి చెయ్యాలనే తపన కలిగినవారు. విశ్వనాథ మొదలైన రచయితల మీద విమర్శకులు చేసే విశ్లేషణ గ్రంథాలు చాలా వస్తై. కాని, ప్రజలలోకి, సామాన్య పాఠకుల్లోకి తీసుకెళ్ళే మార్గాల్ని గురించి కొత్తగా కొండలరావుగారు ఆలోచిస్తారు. వాటిలో ఒకటి ఆయా రచయితలతో పరిచయమున్న వారి చేత, వారి హాస్య సంభాషణలు రాయించి వాటిని సంకలనాలుగా తీసుకురావడం. ఇంతకుముందు చాలా మంది రాసినవి నాలుగు 'ముద్దు వడ్డనలు'గా వచ్చినై. ఇది ఐదో పుస్తకం. ఇది నా చేతిమీదుగా రావడం ఒక హఠాత్సన్నివేశంలో జరిగింది. కరీంనగర్‌లో గంద్ర లక్ష్మణరావుగారి పుస్తకావిష్కరణకు వెళ్ళినపుడు, ఆ రాత్రి కొండలరావుగారూ, నేనూ, సంపత్కుమారాచార్య, డా. నరేంద్ర మొదలైనవారం చాలా సేపు మాట్లాడుకున్నాం. అప్పుడు ప్రస్తావవశాత్తు నేను విశ్వనాథ వారితో కూడిన హాస్య





సన్నివేశాల్ని గూర్చి చెప్పాను. అవి కొండలరావుగారికి ఎంతో ఆహ్లాదం కలిగించినై. అంతవరకు ఆయన విశ్వనాథ ఆహ్లాదం కలిగించినై. అంతవరకు ఆయన విశ్వనాథ 'ముద్దువడ్డనలు' తెచ్చారని నాకు తెలియదు. అప్పుడు నాకు నాలుగు పుస్తకాలిచ్చి, ఐదోదిగా, నాకు పరిచయమున్న విశ్వనాథ హాస్య సంభాషణలు రాస్తే, ప్రచురిస్తానన్నారు. నాకు ప్రత్యక్షంగా తెలిసినవి సుమారు 25 పేజీల దాకా వచ్చినై. అయితే, ఒక పుస్తకంగా వెయ్యడానికి ఆ పేజీలు సరిపోవని, ఇంకొందరు నాకు పరిచయం ఉన్న వారి వద్ద సేకరిస్తే, అవి కూడా కలిపి పుస్తకం వేద్దామన్నారు. ఆ విధంగా, కాకినాడలో జానకీ జాని (సామవేదం జానకి రామశాస్త్రిగారు) అమలాపురంలో వక్కలంక లక్ష్మీపతిరావుగారు, విజయవాడలో చివుకుల సుందరరామశర్మగారు, రాజమండ్రిలో సన్నిధానం నరసింహశర్మగారు, హైదరాబాదులో జి.వి. హరనాథ్‌గారు, వరంగల్‌లో నవీన్‌గారు, కాకినాడలో వక్కలంక రామకృష్ణగారు, విజయవాడలో జి.వి. పూర్ణచంద్‌గారు – వీరందరి దగ్గరా వారికి ప్రత్యక్షంగా తెలిసిన సంభాషణలు సేకరించాను. ఇప్పుడు పుస్తకానికి సరిపడ్డ పుటలు అమరినై. నాకు చాలా సంతోషంగా విశ్వనాథ హాస్య సంభాషణలు చెప్పిన వారందరికీ కృతజ్ఞుణ్ణి.

కొండలరావుగారికి ఇంకొక ప్రణాళిక ఉంది. అదేమంటే విశ్వనాథ రచనలనుండి విద్య, కళలు మొదలైన వాటిని గూర్చి ఆయన అభిప్రాయాల్ని  సేకరించి పుస్తకాలుగా ముద్రించడం. ఇందాక చెప్పిన హాస్య సంభాషణలుగాని ఈ అభిప్రాయాలుగాని, చదివే వారికి చాలా ఆసక్తికరంగా ఉంటై. ఎక్కడా విసుగు కల్గించవు. ఈ ప్రయత్నాలు రచయితని ప్రజలకు బాగా పరిచయం చెయ్యడానికే. అందుకు ఆహ్లాదం కలిగించే విధానం ఒక గొప్ప వాహిక.

ఒక్క విశ్వనాథ గురించి మాత్రమే కాదు; ఇంకా తెలుగులో ప్రసిద్ధులైన అనేక మంది గూర్చి కూడా యిలాటి కృషి చెయ్యాలని కొండలరావుగారి సంకల్పం. వ్యాఖ్యానాలు, విమర్శలు వ్యగ్రతతో చదవవలసినవి. కొద్దిమందికే అవి ఆనందం కలిగిస్తై. కాని, హాస్యోక్తులుగాని, అభిప్రాయాలుగాని, అందరూ ఇష్టంగా చదువుతారు. దీన్ని 'లైట్ రీడింగ్' అని యింగ్లీషులో అంటారు. 'కులాసాగా చదువుకోవడం' అని తెలుగులో అనవచ్చు. జనప్రియంగా సాహిత్యాన్ని అందించాలనే వెలిచాల కొండలరావుగారి సంకల్పం ప్రశంసనీయం. అందులో నాకు పాలుపంచుకునే అవకాశమిచ్చినందుకు కృతజ్ఞుణ్ణి. వారి యీ సంకల్పం, అత్యంత విజయవంతమై, ఈ కృషికి రావలసిన గుర్తింపు తప్పకవస్తుందని ఆశిస్తున్నాను.

- - -

# విశ్వనాథతో నేను

– డా॥ అద్దేపల్లి రామమోహనరావు

విశ్వనాథ సాహిత్యంతో, విశ్వనాథతో, నా పరిచయం బి.యే.లో ప్రవేశించినప్పటి నుండి, పదహారేళ్ళ వయస్సులో కలిగింది. అప్పటి వరకూ ప్రత్యేకించి నాకు ఏ సాహిత్యంతోనూ సంబంధం లేదు, ఎవర్నీ చదవలేదు, దాదాపుగా ఏమీ రాయలేదుకూడా. దీనికి కారణం మా కుటుంబంలో సాహిత్యం లేదు. మా తాత పురోహితుడైనా, వృత్తి పురోహితుడేగాని, పాండిత్యంగానీ, సృజన గానీ లేదు. మా నాన్నకు ఏదో చదవడమే తప్ప, సాహిత్యంపై ప్రత్యేకమైన ఆసక్తి ఉండేది కాదు. ఆయనకి సంగీతం ఇష్టం. రెండోది, మామూలు సంప్రదాయాలే తప్ప, ఛాందసత్వంగానీ, భక్తిగానీ చిన్ననాటి నుండీ నాటుకునే వాతావరణం మా యింట్లో లేదు. అందువల్ల చాలా ఆలస్యంగా నేను సాహిత్యానికి పరిచయమయ్యాను. నేను బి.యే. చదువుతున్నపుడు నాతో పాటు చదివిన, ఒక స్నేహితుని తండ్రికి విశ్వనాథవారి సాహిత్యం ఇష్టం. అది మా స్నేహితుడికీ ఏర్పడింది. అతని పేరు ప్రభాకరశాస్త్రి. అతని ద్వారానే నాకు విశ్వనాథ సాహిత్యం మీద దృష్టి ఏర్పడింది. క్రమంగా విశ్వనాథ రామాయణం, నవలలూ, వ్యాసాలూ అన్నీ చదవడం మొదలుపెట్టాను. నాకు విశ్వనాథ సనాతన ధర్మ సమర్ధకుడనీ, దైవభక్తి, బ్రాహ్మణీయత – ఇలాంటి వాటిని చెప్పడానికి సాహిత్యం సృష్టిస్తాడనీ, అందరనుకునే వాటిని గురించి తెలియదు. గుండెలోతుల్నుండి కదిలించే భావాలు అందరికంటే ప్రత్యేకంగా చెప్పడం, ప్రకృతినీ, గ్రామీణతనీ విస్తృతంగా, వివరంగా ప్రతిబింబింపజెయ్యడం, ఆవేశాలు ప్రతిఫలించేటప్పుడు పూర్తిగా పాఠకుణ్ణి లాక్కుపోవడం, అభివ్యక్తి శిల్పానికి గొప్పప్రాధాన్యం ఇవ్వడం, లోకజ్ఞానాన్నీ, మానవ మనస్సంచారాల్నీ అగాధంగా వినియోగించడం – ఇలాటివన్నీ నాకు విశ్వనాథపై విపరీతమైన ఇష్టాన్ని పెంచినై.

బి.యే. చదువుతున్న సమయంలోనూ, ఆ తర్వాత నేను హిందూకాలేజిలో (బందరు) ట్యూటర్‌గా పనిచేసిన కొద్ది సంవత్సరాలూ, చాలా సభలకి ఆయన





బందరు వచ్చేవారు. ప్రతి సభకీ వెళ్ళేవాణ్ణి. ఒకరిపై గొప్ప అభిమానమనేది, వారి సమగ్ర సాహిత్య, వ్యక్తిత్వాలకు సంబంధించినది. సభల్లో విశ్వనాథ ధోరణి, ఆయన పద్యాన్ని లీనమై పోయి నాటకీయత ప్రతిబింబిస్తూ చదివే ఆవేశం, ఇవి కూడా నా ఇష్టానికి కారణమైనాయి. అంతే కాదు ఆయన కంఠస్వరం కూడా పులకరింత కలిగించేది. వికసిస్తున్న ప్రాయంలో ఒక మహావ్యక్తిని అభిమానించినప్పుడు, ఇలాంటి అనుభవాలు ఎవరికైనా సహజమే. ఒకసారి బందరురోడ్డు మీద వెళ్తుంటే, మెయిన్ రోడ్డు మీద కృష్ణ కిశోర్ సినిమా హాలు పక్కన మోడరన్ కేఫ్ అనే హోటలుంది. అక్కడ రేడియో బిగ్గరగా పెట్టేవారు. రోడ్డు మీదకి స్పష్టంగా వినిపించేది. నాకు ఉన్నట్టుండి విశ్వనాథ కంఠస్వరం వినిపించింది, ఆగిపోయాను. అప్పుడాయన అంటున్న మాట ఇదీ –

'అనౌ చిత్యాదృతే నాన్యం రసభంగస్య కారణమ్' అదేదో అద్భుతమైన పంక్తిగా నాకు వినిపించింది. ఆ వాక్యాన్ని ఆయన ఎలా అన్నాడంటే, ఇంతకంటే సాహిత్య సత్యం ఏమీ లేదన్నంత కసిగా అన్నట్టుంది. ఆ మాటలు ఈ నాటికీ నాకు వినిపిస్తూ ఉంటాయి. ఆ రోజుల్లో హోటల్ వాళ్ళు, ఈ రోజుల్లోవలె సినిమా పాటలు మాత్రమే పెట్టి, మిగిలినవి వచ్చినప్పుడు గభాల్న స్టేషన్ మార్చే వాళ్ళుకాదు. కవితాగోష్ఠి కానీ, సాహిత్య వ్యాసంగానీ, సంగీతంకానీ, అలాగే ఉంచేవాళ్ళు, అందరూ వినేవాళ్ళు.

నేను బి.యే. తెలుగు ప్రధానాంశంగా బందరు నేషనల్ కాలేజీలో చదివాను, 1954–56 మధ్య కాలంలోనూ, తర్వాత హిందూ కాలేజీలో ట్యూటరుగా పనిచేస్తున్నప్పుడూ, అప్పుడప్పుడు విశ్వనాథ చాలా సభలకి బందరు వచ్చేవారు. కాలానుక్రమణిక కొద్దిగా మారవచ్చుగాని, ఆయన వచ్చినప్పటి సంఘటనలన్నీ నాకు గుర్తుండిపోయాయి. వాటిని ఉదాహరిస్తున్నాను.

--------

బందర్లో, 'కోటవారి తుళ్ళు' (అక్కడే పట్టాభి సీతారామయ్యగారి ఇల్లు) దగ్గరగా 'పంతులుగారి మేడ' అని పెద్ద భవంతి ఉండేది. ఆ ఎదురు సందులో 'గుప్తా మినిమాక్స్ స్టూడియో' అని ఒక ఫోటో స్టూడియో ఉండేది. దాని ఎదురుగా ఒక

పెద్ద మేడ ఉండేది. అది నాదెళ్ళ మేధా దక్షిణామూర్తి అనే కవి గారిది. వారి కుమారుడు నాదెళ్ళ పురుషోత్తం. ఈయన కవి, నటుడు, సాహితీ వేత్త. నాదెళ్ళ మేధా దక్షిణామూర్తిగారు 'మూకపంచశతి'ని తెలుగులో పద్యాలుగా రాశారు. ఆ పుస్తకం ఆవిష్కరణ సభ నాదెళ్ళ వారి మేడ మీద డాబాపై జరిగింది. పురుషోత్తంగారు ప్రధాన వక్తలుగా విశ్వనాథనీ, జమ్ములమడక మాధవరామశర్మ గారినీ పిలిచారు. సాయంత్రం అయ్యే సరికి ఊళ్ళో ఉన్న సాహితీపరులందరితో డాబా నిండిపోయింది. ముందు మాధవరామశర్మ గారు మాట్లాడారు. ఆయన కంఠస్వరం చాలా మధురంగా ఉంటుంది. పైగా ఉచ్చస్వరంతో గంటకొట్టినట్లు మాట్లాడతారు. గంట లేక గంటన్నర దక్షిణామూర్తిగారి పద్యాల్ని విపరీతంగా ప్రశంసిస్తూ మాట్లాడారు. చివరికి 'నాకు రైలు టైమయింది. నేను వెళ్ళిపోతున్నాను, క్షమించండి' అని వేదిక దిగి వెళ్ళిపోయారు.

తర్వాత, విశ్వనాథ వారు లేచి వేదిక మీదకు వచ్చారు. అందరూ డాబాపైన కింద కూర్చోవడమే ఆనాటి పద్ధతి. ముందు విశ్వనాథ శ్రోతల్లోనే కూర్చుని మాధవరామశర్మ గారి ప్రసంగం విన్నారు. ఆయన తన ఉపన్యాసం మొదలు పెడుతూనే ఇలా అన్నారు.

'ఈ మాధవరామశర్మ ఎప్పుడూ ఇంతే. తన రైలు టైమయ్యేటంత వరకు మాట్లాడతాడు. టైము కాగానే వెళ్ళిపోతాడు.'

కూర్చున్న వాళ్ళంతా గొల్లుమని నవ్వారు. తర్వాత దక్షిణా మూర్తి గార్ని గురించి కూడా వ్యంగ్యంగానే అన్నారు.

'ఏమిటో ఈయన వానప్రస్థాశ్రమంలో ఉంటారు. ఇంట్లోనించికదలరు. మేడపైన అంతస్థు మీద అంతస్థు పెరిగిపోతూ ఉంటుంది.'

ఈ మాటకి ఎవ్వరూ నవ్వలేక పోయారు. ఆయన మనస్సులో ఏముందో ఎవ్వరికీ తెలియలేదు. తర్వాత మాటలు ఇవీ.

'ఇందాక మాధవరామ శర్మ మాట్లాడాడే. అదంతా ఉత్తగోల.' అప్పటికి కూర్చున్న వాళ్ళందరూ విభ్రాంతులౌతున్నారు. తర్వాత ఆయన మరింత తీవ్రంగా చెప్పిన వాక్యాలు –





'ఈయన అనువదించిన మూకపంతశతిలో మూలంలోని ఏ భావమూసరిగా రాలేదు. సరిగదా కనీసం శబ్దసౌందర్యం కూడా శూన్యం!'

అని ఉదాహరణకి రెండు పద్యాలు, మూలం, అనువాదం చదివి, 'సెలవు' అని కూర్చున్నారు. సభంతా నిశ్చేష్టితమైపోయింది. నిశ్శబ్దంతో నిండిపోయింది. ఆయన మాట్లాడింది మొత్తం, ఐదు నిమిషాలు కూడా ఉండదు. ఈయన్ని విజయవాడనుంచి కారులో తీసుకొచ్చి, నాలుగు మంచి మాటలు చెప్తారనుకుంటే, ఇంత నిర్దాక్షిణ్యంగా మాట్లాడారేమిటి అని నేను ఆశ్చర్యపోయాను. తర్వాత అందరూ విశ్వనాథ మాటలకి బాధపడ్డారు. ఒకాయన అన్నాడు 'వీణ తీగలు తెంపినట్లైంది' అని. వచ్చిన వాళ్ళందరూ విశ్వనాథ అభిమానులే. వారికీ ఈ ధోరణి నచ్చలేదు. ఒక్కొక్క సభలో అలా ఎందుకు ప్రవర్తిస్తారనే దానికి ఆయన మనస్తత్వ వైచిత్రియే కారణం.

----------

ఒకసారి బందరులో ఏదో సభకివచ్చినప్పుడు, 'తెలుగు విద్యార్థి' పత్రిక ఆఫీసు ముందు నడుస్తున్నప్పుడు, ఒక కుర్రాడు విశ్వనాథ దగ్గరికి వచ్చి చాలా సీరియస్‌గా అడిగాడు. 'సార్! మొన్న ఒక ఉద్యోగం ఇంటర్వ్యూకి వెళ్ళానండీ. నన్ను 'జీవితం అంటే ఏమిటి?' అని అడిగారండీ. ఏం జవాబు చెప్పాలండీ?' వెంటనే విశ్వనాథ అన్నారు.

'నాకు ఇంతవరకూ జీవితమంటే తెలియదు, మీరుద్యోగం ఇస్తే తెలుసుకుని చెప్తాను అని చెప్పు.'

ఆ కుర్రాడు జీవితం గురించి ఏదో లోతైన విశ్లేషణ ఇస్తారనుకున్నాడు. ఆయన ఇలా చమత్కరించారు.

-----------

అద్దేపల్లి లక్ష్మణ స్వామి గారని మా దూరబంధువు, బందరు హిందూ హైస్కూల్లో అధ్యాపకుడు. చాలా మంచి పద్యకవి. మధురమైన కంఠస్వరంతో పద్యం బాగా చదువుతారు. నేను హైస్కూల్లో చదివినప్పుడు ఆయన మా తెలుగు మాస్టారు. ఆయన తాను రాసిన 'ఋతుసంహారం' (బహుశ) అనే కావ్యం ఆవిష్కరణ సభ

ఏర్పాటు చేశారు. ఇది కాళిదాసుకి అనువాదం కాదు. అన్ని రుతువుల గురించి ఆయన రాసిన పద్యాలు. లక్ష్మణస్వామిగారికి విశ్వనాథ అంటే చాలా అభిమానం. ఆవిష్కరణ సభకి అధ్యక్షులుగా విశ్వనాథని ఆహ్వానించారు. నేనప్పటికి ఏమాత్రం వక్తని కాదు. ఏవో కొన్ని వ్యాసాలు, కొన్ని పద్యాలూ రాశాను. నన్ను కావ్య సమీక్షకుడుగా పిలిచారు. నేను చాలా జాగ్రత్తగా చదివి, అంశాల్ని వింగడించుకుని, పెద్దల అభిమానం సంపాదించాలని తపన పడుతున్నాను. ఆ సభకి కొందరు కవుల్ని ఆహ్వానించారు. నాకు గుర్తున్నంత వరకు, పువ్వాడ శేషగిరిరావు గారూ, గురజాడ రాఘవశర్మగారు, కాకాని నరసింహారావు గారూ, ఇంకా కొందరున్నారు. హిందూ కాలేజి ఆడిటోరియంలో సభ ప్రారంభమైంది. విశ్వనాథ పుస్తకం విషయంలోకి వెళ్ళకుండా ఇలా అన్నారు. నేను ఆయనకి అప్పటికి తెలియదు.

'ఈ వేదిక మీద చాలా మంది కవులు కూర్చున్నారు. వీళ్ళు ఇప్పుడు ఏం చేస్తారో తెలుసా? పుస్తకం గురించి ఏమీ మాట్లాడరు. లక్ష్మణ స్వామి గార్ని పొగడుతూ పద్యాలు తీసుకొచ్చి ఉంటారు. అవన్నీ ఇప్పుడు చదువుతారు. నేను పెద్దవాణ్ణి. ప్రయాణంలో అలిసిపోయి ఉన్నాను. దయచేసి, ఎక్కువ సమయం తీసుకోకుండా, పద్యాల్ని వ్యాఖ్యానించకుండా, త్వరగా ముగించాలని కోరుతున్నాను.'

అదేమి ఆశ్చర్యమోగాని, అందరూ జేబుల్లోంచి, లక్ష్మణస్వామి గార్ని పొగడే పద్యాల కాగితాల్ని బయటికి తీశారు. అవి చదవడం మొదలు పెట్టారు. కాకాని నరసింహారావు గారనే ఆయన, సాధారణంగా సభల్లో, ఏదో ఒక మూల చూస్తూ, వందల కొద్దీ గొప్పపద్యాల్ని అలవోకగా వేగంగా చదివి సభ్యుల్ని అలరించేవారు. రాసిన వారి పేర్లు చెప్పేవారు కాదు. విన్నవాళ్ళందరూ, ఆ పద్యాలు ఆయనే రాశాడనుకునేవాళ్ళు. ఆనాటి సభలోనూ అలాగే కొన్ని పద్యాల్ని వినిపించారు. కూర్చున్న వాళ్ళంతా చప్పట్లు మోతమోగించారు. ఆయన కూర్చోబోతుంటే విశ్వనాథ 'ఆగండి' అని ఆ పద్యాలు ఎవరు రాశారో చెప్పండి అన్నాడు. ఆయన ఎవరెవరిపేర్లో చెప్పారు. ఆ పద్యాలు ఆయనవే అనుకుంటున్న శ్రోతలకు ఆశ్చర్యమేసింది. అలా ఆయన గుట్టుబయటపెట్టారు విశ్వనాథ.

పెద్దలందరూ పద్యాలు చదివిన తర్వాత, ఇక నా సమీక్ష మంచి విశ్లేషణతో, ఉదాహరణలు రాగధోరణిలో పాడుతూ పుస్తకం గురించి, వివరంగా మాట్లాడాను. ఇక విశ్వనాథవారు లేచారు. ఆయన పెద్ద ప్రసంగమేమీ చెయ్యలేదు.





'ఈ కుర్రాడు చాలా బాగా మాట్లాడాడు. నేను ఏమి చెప్పాలను కున్నానో అవన్నీ చెప్పాడు. కార్లో వస్తున్నప్పుడు' నేను అండర్ లైను చేసుకున్నవన్నీ చెప్పేశాడు. ఇకనేనేమీ మాట్లాడనక్కర్లేదు. కావాలంటే చూడండి.

అని పుస్తకంలో తాను అండర్ లైన్ చేసుకున్నవన్నీ సభ్యులకు చూపించారు. ఒకటి రెండు మాటల్లో కవిని ఆశీర్వదించికూర్చున్నారు. లక్ష్మణస్వామి గారి స్పందన అయిపోయిన తర్వాత, వందన సమర్పణ కోసం, జంధ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రి గారు (ఈయనా హిందూ హైస్కూలులో సంస్కృతం మాస్టారు) మైకు ముందుకు వచ్చారు. ఆయన అందరికీ కృతజ్ఞతలు చెప్పి నాకు చెప్పకుండా, దిగిపోబోయారు. విశ్వనాథ 'ఆగండి' అన్నారు. 'ఏమిటి? ఆ కుర్రాడికి కృతజ్ఞతలు చెప్పరేం. చాలా బాగా మాట్లాడాడు, పద్యాలు బాగా చదివాడు. ఈ మాటలు చెప్పి దిగండి' అని ఆజ్ఞాపించారు. జంధ్యాల వారు అలాగే చెప్పారు. విశ్వనాథ నన్ను అలా ప్రశంసించడం, నాకు ఎంత ఆనందం కలిగించిందో. బహుశః అది నా రెండో సభ, లేదా మూడో సభ. ఒక కుర్రాణ్ణి అంత పెద్దవారు, ఆవిధంగా మెచ్చుకోవడం, 'ఈ కుర్రాడికి చెప్పేదేమిటిలే' అని అనుకున్న వార్ని గద్దించి, చెప్పించడం, నాకు గొప్ప ఊపునిచ్చింది. ప్రతిభను హృదయంతో స్వీకరించేలక్షణం అది.

-------------

మొదటి సారి నేను, మా మిత్రుడూ విశ్వనాథ వారింటికి వెళ్ళినప్పుడు, పద్యాలు వినిపించమని కోరినప్పుడు, ఆయన మేడ మీదికి తీసుకువెళ్ళారు. ఒక తలుపుపక్కన నేల మీదనే కూర్చున్నారు. మమ్మల్ని కూర్చోమన్నారు. ఆ తలుపుమీద ఒక తుండుగుడ్డ వేలాడుతోంది. దాన్ని సరిగ్గా పెట్టాను. వెంటనే కోపంగా 'ముట్టుకున్నావ్?' అన్నారు. కూర్చున్నాను. రామాయణ కల్పవృక్షంలోని మొదటి ప్రార్థన పద్యాలు చదువుతున్నారు. ఎక్కడో ఆదిశేషుడి ప్రసక్తి వచ్చింది. ఏదో వివరిస్తూ 'బుస్స్'మనే శబ్దం చేశారు. అది ఎంత శక్తిమంతంగా అన్నారంటే, నిజంగా ఆదిశేషుడు బుసకొట్టినట్లనిపించింది. లోపలి ప్రాణశక్తి, ఆయన పద్యపఠనంలో నిండుగా బయటికి వస్తుంది. కోపం, దుఃఖం, కరుణ మొదలైనవన్నీ ముఖం, కంఠస్వరం ద్వారా,

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=542**